
గోకుల్‌ప్లాట్స్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు


గోపన్‌పల్లిలో.. హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు


ప్రచారంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి

భారీ మెజార్టీతో గులాబీ జెండా ఎగురవేస్తాం

- హ్యాట్రిక్ గెలుపును సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తాం
- ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ
- రంగనాథుడికి ప్రత్యేక పూజల అనంతరం ఎన్నికల ప్రచారం

రాయదుర్గం: శేరిలింగంపల్లిలో భారీ మెజార్టీతో గులాబీ జెండా ఎగురవేస్తామని, హ్యాట్రిక్ విజయాన్ని సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్‌లోని గోపన్‌పల్లి, వీకర్‌సెక్షన్ కాలనీలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి, మళ్లీ వచ్చే అయిదేళ్లలో చేయబోయే కార్యక్రమాలు, పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వాలని, వచ్చే అయిదేళ్ళ ఎవ్వరూ ఊహించని రీతిలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని కోరుతున్నారన్నారు. గోపన్‌పల్లిలో మంగళ హారతులు, పూల వర్షంతో ఎమ్మెల్యే గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయిబాబాకు స్థానికులు స్వాగతం పలికారు.

రంగనాథుడికి ప్రత్యేక పూజలు...

గోపన్‌పల్లిలోని రంగనాథస్వామి ఆలయంలో మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, ఇతర నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి ఎన్నికల సందర్భంగా గోపన్‌పల్లిలో రంగనాథుడుని దర్శించుకోవడం ఆనవాయితీ. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గణేష్‌ముదిరాజ్, రాజునాయక్, చెన్నంరాజు, సత్యనారాయణ, విజయభాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, జంగయ్య యాదవ్, నరేష్, సతీష్, అంజమ్మ, రాజుముదిరాజ్, రమేష్‌గౌడ్, జగదీశ్ పాల్గొన్నారు

చందానగర్‌లో ప్రచారం

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, శిల్ప ఎంక్లేవ్, గౌతమినగర్, గంగారం హరిజన బస్తీ, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్‌లలో మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. గాంధీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, రవీందర్‌రావు, లక్ష్మీనారాయణ గౌడ్, జనార్ధన్‌రెడ్డి, వెంకటేశం పులిపాటి నాగరాజు, ధనలక్ష్మి, గోవర్ధన్‌రెడ్డి, అక్బర్ ఖాన్, యూసుఫ్, ఎల్లమయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్ డివిజన్ పరిధిలో..

హఫీజ్‌పేట్ : మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్‌లోని హనుమాన్ దేవాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆరికెపూడి గాంధీ, పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 9 సంవత్సరాలలో రూ.9వేల కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అభివృద్ధి చేశామన్నారు. 24 గంటల విద్యుత్, ఇంటింటికి తాగునీరు, వివిధ రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్‌లో పలువురు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. అలాగే మియాపూర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలు కాలనీలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

మియాపూర్‌లో..

మియాపూర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశానని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఏనగర్,స్టాలిన్ నగర్, ప్రశాంత్‌నగర్, మక్తమహబూబ్‌పేట్, రెడ్డి కాలనీ, బీకేఎన్‌క్లేవ్ కాలనీలలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. గెలిచాక శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతానన్నారు.

ఘనంగా విద్యాంజలిలో బాలల దినోత్సవం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డోయన్స్ కాలనీలోని విద్యాంజలి స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రీడలు, ఇతర పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ ఎల్.నర్సింహారెడ్డి, స్కూల్ సొసైటీ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్‌లు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలత్రిపురసుందరి, టీచర్లు పాల్గొన్నారు.

సోచ్ ఆర్గనైజేషన్‌కు రూ.4,07 లక్షల చెక్కు అందజేత..

విద్యాంజలి హైస్కూల్ విద్యార్థుల నుంచి సేకరించిన రూ.4,07,066ల చెక్కును సోచ్ ఆర్గనైజేషన్ దివ్యాంగుల సంస్థకు స్కూల్ కరస్పాండెంట్ లేగల నర్సింహారెడ్డి, స్కూల్ కమిటీ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ సంస్థ వ్యవస్థాపకులు మధుకర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాంజలి విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలోనూ ముందుంటారన్నారు.

సరస్వతి విద్యామందిర్‌లో..

హఫీజ్‌పేట్ : చందానగర్‌లోని సరస్వతి విద్యామందిర్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కోశాధికారి నాగభూషణ, సభ్యులు గాలిరెడ్డి, ప్రధానాచార్యులు అరుణ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ ఫౌండేషన్‌లో..

హఫీజ్‌పేట్ : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీ సైన్స్ విభాగపతి డాక్టర్ కె.భారతి, సీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కమలారెడ్డి, రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ కె.పూర్ణచంద్రరావు, జమున, విజయలక్ష్మి, జోత్స్నలు పాల్గొన్నారు.


చెక్కును సోచ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మధుకర్‌రెడ్డికి అందజేస్తున్న స్కూల్ కరస్పాండెంట్ ఎల్.నర్సింహారెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు

దేశానికే ఆదర్శం.. సంక్షేమ పథకాలు


నియోజకవర్గస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

- అన్నివర్గాల అభ్యున్నతికి కృషి
- ప్రతి గడపకు మేనిఫెస్టోను చేర్చాలి
- కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టండి
- బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి పిలుపు

పటాన్‌చెరు: బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో యువత, విద్యార్థి, సోషల్ మీడియా విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి అభివృద్ధిని వివరించాలన్నారు. ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు జగన్మోహన్‌రావు, గెళ్ల శ్రీనివాస్‌యాదవ్ అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సపనదేవ్, శంకర్‌యాదవ్, వివిధ విభాగాల ప్రతినిధులు మెరాజ్‌ఖాన్, గూడెం సంతోష్‌రెడ్డి, చెన్నారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణకాంత్, సందీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి..

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామం పీఎన్ఆర్ కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశామన్నారు. ఆచరణకు నోచుకోని హామీలను గుప్పిస్తూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ నర్సింహులు, ఉపసర్పంచ్ శివకుమార్‌గౌడ్, నాయకులు బండి శంకర్, రాఘవేంద్రారెడ్డి, శివారెడ్డి, నరసింహారెడ్డి, మాణిక్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మురళి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల మద్దతు..

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు అందిస్తున్నామని పటాన్‌చెరు మున్నూరు కాపు సంక్షేమ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ప్రకటించారు. పట్టణంలోని మున్నూరు కాపు సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైన మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మున్నూరు కాపుల సంక్షేమానికి అండగా నిలుస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, సపానాదేవ్, అఫ్జల్, కౌన్సిలర్ కృష్ణ, సంఘం అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సత్యనారాయణ, ప్రతినిధులు సీతయ్య, బుచ్చయ్య, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

15 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 15 మందికి వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆది, సోమవారాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులను మంగళవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 15 మందికి ఒక్కొక్కరికీ రూ.2 వేల జరిమాన విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

బీఎస్‌పీకి విద్యార్థి సంఘం మద్దతు

రాయదుర్గం: తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్న బహుజన సమాజ్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు హెచ్‌సీయూలోని బహుజన స్టూడెంట్స్ ఫ్రంట్ (బీఎస్ఎఫ్) నాయకుడు జోగు రమేష్ తెలిపారు. బీఎస్ఎఫ్ హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్లకార్డులు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలోబీఎస్ఎఫ్ అధ్యక్షుడు చిలుక హరీష్, నాయకులు కత్తి అనిల్, అసుర పరుశురామ్, శంకర్, జగదీష్, మల్లేష్, ధనుష్, యాసీన్, చంద్రదీప్, పాల్గొన్నారు.

ఏపీ హిస్టరీ కాంగ్రెస్ సెషన్‌కు ప్రొ.అజీజుద్దీన్

రాయదుర్గం: ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ (ఏపీహెచ్‌సీ సెషన్‌లో హిస్టారియోగ్రఫీ విభాగానికి 'మనూ'లోని ఉర్దూ కల్చర్ స్టడీస్ సెంటర్ గౌరవ ప్రొఫెసర్ ఎస్ఎం అజీజుద్దీన్ హుస్సేన్‌ను ఎంపిక చేశారు. 2024 జనవరిలో విశాఖ పట్నంలో ఏపీహెచ్‌సీ కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో హిస్టారియోగ్రఫీ విభాగానికి అధ్యక్షత వహించడానికి ప్రొఫెసర్ అజీజుద్దీన్‌ను ఆహ్వానించారు.

లింగంపల్లిలో గ్యార్మి షరీఫ్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లి కూరగాయల మార్కెట్‌లో గ్యార్మిషరీఫ్ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోమార్కెట్ కమిటీ అధ్యక్షుడు వీరేశంగౌడ్, ఉపాధ్యక్షుడు షేక్ ఖాజాపాషా, హబీబ్,మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, శ్రీనివాస్ రాజ్‌ముదిరాజ్, జనార్దన్ రెడ్డి, అజీమ్ పాల్గొన్నారు.

బాడీబిల్డింగ్ పోటీలలో సత్యనారాయణ రాజుకు కాంస్యం



మాదాపూర్: సౌత్ కొరియాలో జరిగిన 14వ ప్రపంచ బాడీ బిల్డింగ్ , ఫిజిక్ స్పోర్ట్స్–2023లో భారత దేశానికి చెందిన కటారి సత్యనారాయణరాజు మూడవ స్థానంలో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈనెల 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరిగిన ప్రపంచ బాడీబిల్డింగ్ పోటీలలో పాల్గొన్నారు. మాదాపూర్‌లోని అయ్యప్పసొసైటీలో నివాసముంటున్న కటారి సత్యనారాయణ రాజు 2019 మిస్టర్ వరల్డ్ సిల్వర్ పతకం, 2022లో మిస్టర్ ఆసియా సిల్వర్ పతకం సాధించినట్టు తెలిపారు.


సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, సాయిబాబా

సదర్ ఉత్సవాలు

రాయదుర్గం: అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రాయదుర్గంలో ఘనంగా సదర్ ఉత్సవాలు నిర్వహించారు. మొదట పూజలను నిర్వహించిన అనంతరం ఉత్సవాలకు విచ్చేసిన వివిధ పార్టీల నాయకులను యాదవ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. అనంతరం దున్నపోతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్: మాదాపూర్‌లో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ , డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్, మారబోయిన రాజు యాదవ్, పార్టీ నాయకులు రాజుయాదవ్, సహదేవ్, ప్రసాద్, చింతకింది రవీందర్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పూజలు

రాయదుర్గం: కార్తీకమాసం ప్రారంభం కావడంతో ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో ఉదయం 6.30 గంటలకు మహన్యాసపూర్వక ఏకవార రుద్రాభిషేకం, అష్టోత్తర పూజ చేశారు. భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయం ప్రాంగంలో సాయంత్రం ఆకాశదీపం వెలిగించారు. అలాగే టెలికామ్ నగర్‌లో సాయిదత్త గణపతి ఆలయంలో కాశీ నుంచి తీసుకొచ్చిన స్ఫటిక లింగానికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


చంద్రమౌళీశ్వరస్వామి

ఉచిత షుగర్ పరీక్షలు


వాకర్స్‌కు పరీక్షలు చేస్తున్న వైద్యులు

హఫీజ్‌పేట్ : ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో ఉచితంగా చక్కెర వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ మధుమేహ వ్యాధి నియంత్రణకు కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత ఫ్రెడరిక్ బాంటింగ్ గౌరవార్థం నవంబర్ 14వ తేదిన ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. నిత్యం వ్యాయమం, నడక, మానసిక ప్రశాంతత ఉంటే రోగాలు దరిచేరవన్నారు.

మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలి

కిమ్స్ డాక్టర్ కృష్ణారెడ్డి



గచ్చిబౌలి: ఆహార నియమాలు పాటిస్తూ మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలని కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రి ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో మిల్లెట్ ఫెస్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం కిడ్నీలు, గుండెపై ప్రభావం చూపుతుందన్నారు. కార్యక్రమంలో జరనల్ ఫిజీషియన్ డాక్టర్ హారతి, న్యూట్రీషియనిస్ట్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

గణేష్‌గడ్డ కిటకిట...

పటాన్‌చెరు టౌన్: కార్తీకమాసం ప్రారంభం కావడంతో మండల పరిధిలోని రుద్రారం గణేష్‌గడ్డ ఆలయంలో మంగళవారం స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం సాగుతుందని మోహన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ఈశ్వర్ తెలిపారు.



రెండు నామినేషన్లు ఉపసంహరణ

జంగ్ తెలంగాణ 2023

గచ్చిబౌలి: ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సతీమణి శ్యామలాదేవి స్వతంత్ర అభ్యర్థిగా, బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ భార్య ఎం.హారిణి నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. మంగళవారం స్వతంత్ర అభ్యర్థులు శ్యామలాదేవి, హారిణి నామినేషన్లు ఉపసంహరించుకున్నారని శేరిలింగంపల్లి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ బి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

కాషాయ జెండా ఎగరేద్దాం

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ మునిరత్నం నాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న మునిరత్నం నాయుడు

గచ్చిబౌలి: అందరం కలిసికట్టుగా పనిచేసి శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగరేద్దామని శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జ్, కర్నాటక ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. మంగళవారం మసీద్‌బండ కార్యాలయంలో నియోజకవర్గం కన్వీనర్ రాఘవేంద్ర రావు అధ్యక్షతన బూత్ స్థాయి నాయకుల విస్తత స్థాయి సమావేశం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే ఎజెండాగా నియోజకవర్గంలో పని చేశామన్నారు. కేంద్రం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, నరేష్, గోవర్ధన్‌గౌడ్, రాధాకృష్ణ, నాగులుగౌడ్, ఎల్లేష్, నవతా రెడ్డి, సింధు రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎన్నికల ప్రచార రథాలు ప్రారంభం

శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపు ఖాయమని కర్నాటక రాష్ట్ర మాజీ మంత్రి మునిరత్నం నాయుడు స్పష్టంచేశారు. మసీదుబండలో కొండాపూర్ డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద ఎన్నికల ప్రచార రథాలను ఆయన మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీకి అన్ని వర్గాల నుంచి మంచి మద్దతు లభిస్తోందన్నారు. పదేళ్ళలో అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అంతకుముందు కళాకారుల ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.

బీజేపీ కరపత్రాలు పంపిణీ


స్టేడియంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న రవికుమార్ యాదవ్

హఫీజ్‌పేట్ : బీజేపీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో వాకర్స్‌ను కలిసి పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్


హైదర్‌నగర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ తులసినగర్‌లో మాజీ కార్పొరేటర్ జానకి రామరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి పాదయాత్రలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి. జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కుటుంబ పాలన పోయి అవినీతి లేని తెలంగాణ రాష్ట్రాన్ని చేయాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం


రాజేందర్‌రెడ్డినగర్‌లో ప్రచారం చేస్తున్న హారిక

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలోని రాజేందర్‌రెడ్డినగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కుమార్తె హారికగౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. చందానగర్ డివిజన్ ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయండి...

- కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌యంటీ శాతవాహననగర్‌లో మంగళవారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు బీఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్ డివిజన్ పరిధిలో..

ఆల్విన్‌కాలనీ: బీఆర్‌యస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీని గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి మంగళవారం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని సుమిత్రానగర్, బాగ్‌అమీర్, శాంతినగర్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పార్టీ నాయకులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.